# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు

9th HAPPY ANNIVERSARY — 9 సంవత్సరాల ప్రయాణం

సంపుటి : 10 సంచిక : 328 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శుక్రవారం 9 ఆగస్టు 2024 వెల : 5/-రూ॥

VOLUME :10 ISSUE : 328 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM FRI 9 AUGUST 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


పెన్ పవర్ EXCLUSIVE ప్రత్యేకం

ఇది రాజుగాడి అడ్డా..! ఎపిసోడ్-3

# హా... అబ్బా..!



## చింత చెట్టుకాడ నువ్వు చింతామణి...! రాజుగాడి చేతిలో చింతామణి..!

- మందు..పోందు... విందు... ఇదే మనరాజు గాడి పెట్టుబడంటా..?
- చింతామణులులను రంగంలోకి దించి మిగతా పని కానిస్తాడంటా..?
- చింతామణులతో కలిసి ఉన్న ఆ వ్యక్తులకు చెందిన పర్సనల్ చిత్రాలు..?(విశ్వసనీయ సమాచారం ప్రకారం)..?
- డిస్క్‌లో కాపీ చేసి పని చేయించుకోవడం రాజుగాడికి చింతామణులుతో పెట్టిన విద్య..?
- మొత్తానికి రాజుగాడి లాజిక్ కి సబ్ రిజిస్ట్రారు సత్యనారాయణ పడలేదు
- తనకే తెలిసిన ఆ లాజిక్‌తో సోషల్ మీడియాలో సబ్ రిజిస్ట్రారు సత్యనారాయణపై కూడా సొంత ఉద్యోగుల తోనే బురద చల్లించాడని సమాచారం..?
- దాంతో మనస్థాపం చెంది లాంగ్ లీవ్ పై సబ్ రిజిస్ట్రారు సత్యనారాయణ వెళ్లిపోయాడని సమాచారం..?
- అనంతరం వచ్చిన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రారు గజాలను సెంటుల్లోకి మార్చి రిజిస్ట్రేషన్ చేసిన ఉమా మహేశ్వరికి మెమో..!
- ముప్పై మూడు లక్షలు స్టాంపు డ్యూటీ కట్టాలని ఆడిట్‌లో మెమో ఇచ్చినా ఉమా మహేశ్వరి ఎందుకు సైలెంటుగా ఉన్నారు..!
- ఈ లావాదేవిలలో రాజుగాడికి ముట్టింది లక్షల్లోనే... మరి మేడమ్‌కు ముట్టింది..మట్టే..?

అసలు కథ ఏంటంటే... తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫీసులో ప్రభుత్వ ఉద్యోగులకు 10 శాతం పనిపై అవగాహన లేకపోవడమే. ఒక వేళ ఉన్నా... వారిని డమ్మి చేసి మన రాజుగాడే పని కానిచ్చేస్తాడు. అందులో వీడి పరివారం 2. నరేష్, 3. శ్యామ్,4. పణి, 5. సతీష్, 6. లక్ష్మి,7.జ్యోతి 8. రాంబాబు ఇంకా డేంజర్ ... ఆఫీస్ లో చీమ చిటుక్కు మన్నా... వీరి నంచే రాజుగాడికి ఇట్టే సమాచారం చేరిపోతుంది.. వీరి సంగతి ఇప్పటికి ఆపుదాం... ముందు మన రాజుగాడి మగువల సంగతికి వద్దాం... పేరు రాజు కదా... రాజుకి రాణులు ఉండాలి కథా... అలా చాలా మందికి మనరాజుగాడు గేలం వేసాడు... చాలా వరకు సెక్సస్ అయినట్టుగానే చెబుతాడులేండి... అయితే కొన్ని బెడిసి కోట్టాయి... ఓ గృహిణి విషయంలో కేసు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు వరకు వచ్చి.. ఆఫీసులో కూడా ఎంక్వైరీ చేసారాంటే(కేసుకు సంబంధించి పెన్ పవర్ వద్ద ఎవిడెన్సు ఉంది). వీడి బురద పనులు ఏంటో మీ ఉహాకే వదిలేస్తున్నాం. పైన చెప్పినట్లు కాంత దాసుల విషయానికి వస్తే... ఇప్పటికీ ఆ అధికారుల మూలాలు విడియో రూపంలో రాజుగాడి వద్దే బద్రంగా ఉన్నట్లు మనకున్న విశ్వసనీయ సమాచారం..? ఏపిసోడ్ -1 లో చెప్పినట్లు తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసుకి సబ్‌రిజిస్ట్రారుగా అడుగు పెడితే సస్పెన్షన్‌తోనే బయటకు వెళతారు అనేది నానుడి. గతంలో రెడ్డి శ్రీనివాస్ , గునిపూడి రాజు ,పితల శేఖర్ , జోస్యుల రత్న కుమార్ కూడా యీ ఆఫీసులోనే సస్పెండ్ అయిన ప్రముఖుల్లో కొందరు, ఇప్పటికీ మా రాజుగాడితో రోజు టచ్ లో ఏందుకుంటారో అర్థం చేసుకోండి. పక్కనే ఉన్న తణుకులో ఉన్న శేఖర్ తో ఆ బంధం చెప్పనక్కరలేదు, ఏంటో గాని చాలా గట్టిది... ఆ ఫోన్ పే లు, ఎకౌంట్ లు బయటికి తీస్తే ఇంకా చాల విషయాలు బయటికి వస్తాయి... ఇక పోతే సబ్ రిజిస్ట్రారు గా వచ్చిన సత్యనారాయణ రాజుగాడి వల లో పడలేదు..దాంటో రాజుగాడు సోషల్ మీడియాలో సబ్ రిజిస్ట్రారు సత్యనారాయణపై కూడా సొంత ఉద్యోగుల తోనే బురద చల్లించాడని సమాచారం..? దాంతో మనస్థాపం చెంది లాంగ్ లీవ్ పై సబ్ రిజిస్ట్రారు సత్యనారాయణ వెళ్లిపోయాడని సమాచారం..? అనంతరం వచ్చిన ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రారు గజాలను సెంటుల్లోకి మార్చి రిజిస్ట్రేషన్ చేసిన ఉమా మహేశ్వరికి మెమో ఇచ్చారు.. ముప్పై మూడు లక్షలు స్టాంపు డ్యూటీ కట్టాలని ఆడిట్‌లో మెమో ఇచ్చినా ఉమా మహేశ్వరి ఎందుకు సైలెంటుగా ఉన్నారు..! ఈ లావాదేవిలలో రాజుగాడికి ముట్టింది లక్షల్లోనే... మరి మేడమ్‌కు ముట్టింది ఏంటి అంటే..మట్టే..?

రాజుగాడు కథలు వింటే ... ఓ మెలో డ్రామా సినిమా తీయొచ్చు... లేదా వెబ్ సిరీస్ తీయొచ్చు.. నేరుగా ఎపిసోడ్ త్రీ లోకి వెళ్ళిపోదాం... మన రాజు గాడికి కూడా ఓ చింతామణులు( పాఠకుల కోసం పేరు మార్చడం జరిగింది (చింతామణి అని పేరు పెట్టడం జరిగింది.)) ఉందని విశ్వాసనీయ సమాచారం...? ఎంత వారైనా కాంతదాసులే, ఈ లోకంలో ఈ మూడింటికి ఎక్కడో ఒక దగ్గర పడిపోవాల్సిందే ఎవరైనా పడిపోవలసిందే.. అదేనండి మందు.. పొందు.. విందు... సరిగ్గా ఆ లాజిక్ నే సదరు అధికారులపై అప్లై చేసి ఏ అధికారి ఇక్కడకు సబ్ రిజిస్టర్ గా అడుగుపెట్టిన వారిని నయానో భయానో తన దారిలోకి తెచ్చుకోవడం మన రాజు గాడికి... కాదు కాదు మన చింతామణులు ద్వారా వారిని దారిలోకి తెచ్చుకోవడం రాజుగాడికి వెన్నతో పెట్టిన విద్య అసలు తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రారు ఆఫిసులో ఇంత జరుగుతుందా..?ఈ కథంతా ఏంటి..? అనుకుంటున్నారా...! పదండి ఇంకెందుకు ఆలస్యం

ఎడిటర్, పెన్‌పవర్ తాడేపల్లిగూడెం ఆగష్టు08:

ప్రభుత్వ అధికారులే తోలుబోమ్మలా.. ఏపిసోడ్ -4లో

## విశాఖలో గేట్లు బార్లా తెరిచాశారా...



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం ఆగస్టు 8:** ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఇప్పుడిప్పుడే వైసిపి కోలుకుంటోంది. ఇప్పుడిప్పుడే పార్టీ శ్రేణులు గాడిలో పడుతున్నాయి. అయితే ఓటమి మాత్రం నేతల్లో నైరాశ్యం పెంచింది. కోలుకొని పూర్వవైభవం సాధిస్తుందని ఎక్కువమంది భావించడం లేదు. అధినేత జగన్ వైఖరి భిన్నంగా ఉండడమే అందుకు కారణం. పైగా జాతీయస్థాయి రాజకీయాలు ఏపీపై ప్రభావం చూపుతున్నాయి. అందుకే పార్టీలో ఉండడం కంటే.. వేరే పార్టీలో చేరడం ఉత్తమమని చాలామంది ఒక నిర్ణయానికి వస్తున్నారు. అధికార పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే

వివరాలు 2లో..

## బొత్స పోటీ వెనుక వ్యూహం...



**విశాఖపట్టణం, పెన్ పవర్ ఆగస్టు 8:** విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును జగన్ ప్రకటించడం వైసీపీలోనే చర్చనీయాంశం అవుతోంది. దీనికి కారణం అసలు బొత్స సొంత గూడు కాంగ్రెస్‌లోకి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారన్న ప్రచారం జరుగుతున్న సమయంలో ఈ అభ్యర్థిత్వానికి అంగీకరించడమే. బొత్స కూడా పోటీకి సుముఖత వ్యక్తం చేయలేదని కానీ జగన్ కార్పొరేటర్లతో మీటింగ్ పెట్టి పిలిచి బలవంతంగా అంగీకరింప చేసి ప్రకటించారని అంటున్నారు.ఓటమి తరువాత బొత్స

వివరాలు 2లో..

## దళారులపై కేసులు



**తిరుమల, పెన్ పవర్ ఆగస్టు 8:** తిరుమల శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్ విధానంపై నూతన ప్రభుత్వం లోతైన విచారణ చేపట్టింది. ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు మధ్యవర్తులను సంప్రదించవద్దని టీటీడీ భక్తులకు మరోసారి విజ్ఞప్తి చేసింది.గత వైసీపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్ణయంతో శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ

వివరాలు 2లో..

## వైసీపీ జిల్లా అధ్యక్షుల మార్పులు



**అనంతపురం, పెన్ పవర్ ఆగస్టు 8:** ఊహించని పరాభవం తర్వాత వైసీపీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సమయంలో ముందుగా ఆయన అనంతపురం జిల్లాపై ఫోకస్ పెట్టినట్టు చెప్తున్నారు. 2019 నుంచి అధికారంలో ఉన్న వైసీపీకి జిల్లా రథసారథిగా మొదట శంకర్ నారాయణ కొనసాగారు. జిల్లాల విభజన తర్వాత అనంతపురానికి పైలా నర్సింహయ్య.. సత్యసాయి జిల్లాకు హిందూపురం నేత నవీన్ నిశ్చల్ నియమితులయ్యారు.

వివరాలు 2లో..

## జగన్ లో ఊహించని మార్పు...



గుంటూరు, పెన్ పవర్ ఆగస్టు 8: వైసీపీ అధినేత జగన్ కొత్త ప్లాన్ ఏంటి? చంద్రబాబు సర్కార్‌ను ఇబ్బందిపెట్టడమేనా? జగన్ వేసిన కొత్త పాచికలు వర్కవుట్ అయ్యేనా? మళ్లీ బూమరాంగ్ అయ్యేనా? జగన్ ఎత్తుకు సీఎం చంద్రబాబు పైఎత్తు వేస్తున్నారా? ఇంతకీ ఆ స్కెచ్ ఏంటి?వైసీపీ అధినేత, మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ కొత్త స్కెచ్ వేశారు. మా పార్టీ కార్యకర్తలపై

వివరాలు 2లో..

## కొడాలి, వల్లభనేని...


# జంప్..?



**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 8:** కొడాలి నాని ఏపీలో ఉన్నారా? ఉంటే ఎక్కడున్నారు? ఆయన ఎందుకు మీడియా ముందుకు రావడం లేదు?మునుపటిలా ఎందుకు విమర్శలు చేయడం లేదు? కనీసం వైసీపీ సమావేశాలు ఎందుకు పెట్టడం లేదు? ఏపీ పొలిటికల్ సర్కిల్లో కొడాలి నాని హాట్ టాపిక్ గా మారుతున్నారు. వైసిపి హయాంలో టిడిపి నేతల పై విరుచుకు పడడంలో కొడాలి నాని స్టైల్ వేరు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు లోకేష్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసేవారు.వారిపై అనుచిత వ్యాఖ్యలు కూడా చేసేవారు. నాలుగుసార్లు గుడివాడ నుంచి

వివరాలు 11లో..

## కలకలం రేపుతున్న హనీ ట్రాప్...



**లక్నో, పెన్ పవర్ ఆగస్టు 8:** ఓ మహిళ డబ్బు త్వరగా సంపాదించాలని తప్పుడ మార్గాన్ని ఎంచుకుంది. పురుషులతో సన్నిహితంగా ఉండడం.. ఆ తరువాత వారిని బ్లాక్ మెయిల్ చేసి వారి నుంచి భారీగా సొమ్ము వసూలు చేసేది. దీని కోసం ఆమెకు ఒక ప్రత్యేక గ్యాంగ్ ని మెయిన్ టెయిన్ చేస్తోంది. ఈ క్రమంలో ఆమె

వివరాలు 2లో..

## ఇక కొలిక్కి రానున్న వివేకా హత్య కేసు




**కడప, పెన్ పవర్ ఆగస్టు 8:** త్వరలోనే న్యాయం గెలవబోతోంది. ఇన్నేళ్ల నిరీక్షణకు సత్ఫలితాలు రానున్నాయి. త్వరలోనే దోషులకు శిక్ష పడనుంది. ఈ కేసులో సీబీఐ చేయాల్సింది చాలా ఉంది. హత్యలు చేయించిన వారు చట్టసభల్లో ఉండకూడదు. ” అని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత అమరావతిలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితతో సమావేశం తర్వాత వ్యాఖ్యానించారు. తన తండ్రి హత్య కేసులో చివరికి నిందితులకు శిక్ష పడుతుందని ఆమె గట్టి నమ్మకానికి వచ్చారు. సునీతకు అంత నమ్మకం ఎలా కలుగుతోంది ?. ఏపీ ప్రభుత్వం ఈ కేసులో కొత్తగా ఏమైనా చేయబోతోందా ? వైఎస్ వివేకా

వివరాలు 11లో..

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్

నాగేశ్వర రావు
(నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు పార్టీ నేతలు పని చేసిన విధానం, ఎన్నికల్లో గెలుపు కోసం చేసిన పనులు, భవిష్యత్ అవసరాలు, ఇలా చాలా అంశాలను బేరీజు వేసుకొని ఈ పోస్టులు భర్తీకి కసరత్తు చేస్తోంది. మరో వారం పదిరోజుల్లో ఈ జాబితాపై క్లారిటీ రానున్నట్టు సమాచారం. పార్టీలో ఎవరికి ఏ నామినేటెడ్ పోస్టు వస్తుందనే విషయం పక్కన పెడితే... అసలు కూటమి పార్టీల మధ్య సర్దుబాటు మెయిన్ టాస్క్‌గా ఉంది. కూటమి ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఎన్ని విమర్శలు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రత్యర్థులు ఎంతలా కవ్వించినా కూటమి నేతలు ఎక్కడా గీత దాటకుండా పని చేస్తూ వచ్చారు. ఇకపై కూడా అలానే ఉండాలన్న ఆలోచనతో ఉన్నారు. సీట్ల సర్దుబాటు నుంచి మంత్రి వర్గ విస్తరణ వరకు అన్ని విషయాల్లో సామరస్యపూరకంగా ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటి వరకు చేసిందంతా కూడా కీలకమైన నేతల మధ్య పదవీ పంపకాలు కాబట్టి అంతా సర్దుబాటు చేసుకున్నారు. కానీ ఇప్పుడు ఈ నామినేటెడ్ పోస్టు భర్తీ పార్టీలో చాలా కీలకం. భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసుకోవాడనికి ఇదో వేదికగా ఉపయోగపడుతుంది. అందుకే దీని కోసం అన్ని పార్టీల నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తుంటారు. అధికారంలో తమ పార్టీ ఉంటే ఏదో ఒక నామినేటెడ్ పదవి తెచ్చుకుంటే భవిష్యత్ లీడర్‌గా ఎదగవచ్చని ఆశపడుతుంటారు. అలాంటి ఆశలు ఉన్న నేతలు వేలల్లో ఉంటారు. కానీ నామినేటెడ్ పదువులు మాత్రం చాలా తక్కువగానే ఉంటాయి. ఒకే పార్టీ అధికారంలో ఉంటే మాత్రం అన్నీ ఒకే పార్టీకి వస్తాయి. కాబట్టి అక్కడ సమస్య ఉండదు. కానీ ఏపీలో పరిస్థితి పూర్తిగా భిన్నం. ఇక్కడ మూడు పార్టీలతో కలిసిన కూటమి అధికారంలో ఉంది. అందుకే ఇక్కడ నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.



అయితే ఎక్కువ సీట్లు గెలుచుకున్న టీడీపీకి అధిక భాగం దక్కనున్నాయి. తర్వాత జనసేనకు ప్రయార్టీ ఉంటుంది. అనంతరం బీజేపీ నేతలకు ఇస్తారు. అయితే అది ఏ నిష్పత్తిలో ఉండాలనేది అసలు మేటర్. దీని కోసం మూడు పార్టీల అగ్రనేతలు ఓ ఫార్ములా ఆలోచించారని సమాచారం అందుతోంది. ఎక్కువ సీట్లు ఉన్న టీడీపీకి 60 శాతం వరకు నామినేటెడ్ పదువులు ఇవ్వాలని తర్వాత జనసేనకు 25 శాతం, బీజేపీకి 15 శాతం పదవులు కట్టబెట్టాలని ఆలోచన చేస్తున్నారని ప్రచారం నడుస్తోంది. అలాంటిదేమీ లేదని టీడీపీ నుంచి అందుతున్న సమాచారం. బీజేపీ, జనసేనకు 20 శాతం వరకు మాత్రమే పదవులు ఇస్తారని అంటున్నారు. పోటీ చేసిన సీట్ల ప్రకారమే ఈ పంపిణీ ఉంటుందని అంటున్నారు. మరో వారం పదిరోజుల్లోనే వీటన్నింటిపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. అప్పటి వరకు ఎవరికి నచ్చిన నెంబర్ వాళ్లు చెబుతుంటారని వాటిని నమ్మొద్దని కేడర్‌కు సూచిస్తున్నారు. టీడీపీ అధినేత మాత్రం ఎంత శాతం తమకు దక్కినా వాటిలో పార్టీకి ఆయా నేతలు చేసిన పనితీరు ఆధారంగానే పదవులు ఇవ్వాలని భావిస్తున్నారట. ఇప్పటికే దీనిపై కసరత్తు ప్రారంభించారని వివిధ మార్గాల్లో సమాచారం తెప్పించుకుంటున్నారని ఆయా ప్రాంతాల్లో కేడర్ అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నారని అంటున్నారు. ఆ ప్రాంతాల్లో పార్టీ కోసం ఎవరు ఎలా కష్టపడ్డారు... ఎవరికి ఎలాంటి పదవి ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందనే విధంగా అభిప్రాయప సేకరణ జరుగుతోందట. వీలైనన్ని మార్గాల్లో రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో ఈ మార్గాల ద్వారానే సమాచారం తెప్పించుకొని ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎంపిక చేశారు. విజయం సాధించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని అనుసరిస్తున్నారు చంద్రబాబు నామినేటెడ్ పదవుల భర్తీ కోసం రాష్ట్ర స్థాయి లీడర్ నుంచి క్షేత్రస్థాయిలో పని చేసే కేడర్ వరకు అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నారట. అదే టైంలో కూటమి నేతలతో కూడా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. పని తీరుతోపాటు ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ పోస్టుల భర్తీ ఒకేసారి కాకుండా విడతల వారీగా చేపట్టాలని ఆలోచన చేస్తున్నారు. మొత్తానికి ప్రక్రియను మాత్రం వారం పదిరోజుల్లో ప్రారంభించాలని చూస్తున్నారు.

# జగన్ భద్రత కోసం 90 కోట్లా....

నాగేశ్వర రావు (నగేష్ బూర్తి), సీనియర్ జర్నలిస్టు

గతం మాదిరిగా తనకు భద్రత కల్పించాలని మాజీ సీఎం జగన్ కోరుతున్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత ఐదేళ్లుగా ఆయనకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండేది. కానీ ఏపీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీన్ మారింది. జగన్ కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో ప్రోటోకాల్ ప్రకారం భద్రతను తగ్గించింది. అయితే రాజకీయ దురుద్దేశంతోనే తనకు భద్రత తగ్గించారని జగన్ వాపోయారు. పలుమార్లు బాహటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తాజాగా ఆయన భద్రతను పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. జగన్ భద్రతపై చర్చ నడుస్తోంది. అసలు జగన్ కు ఎంత మంది భద్రత కల్పించేవారు? దాని కయ్యే ఖర్చు ఎంత? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య దీనిపై వార్ నడుస్తోంది. తాము నిబంధనల మేరకు నడుచుకున్నామని.. అందులో ఎటువంటి సక్సెస్ సాధింపు లేదని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదని తేల్చి చెప్పారు. అయితే తనకు ఎట్టి పరిస్థితుల్లో జూన్ 3 ముందు ఉన్నట్టుగానే భద్రత కల్పించాలని జగన్ వాదిస్తున్నారు. ఏకంగా హైకోర్టు తలుపు తట్టారు. న్యాయస్థానం తీర్పు ఎలా వస్తుందో చూడాలి. అయితే ఇప్పటికే జగన్ కు భద్రత ఎందుకు తగ్గింది? అందుకు గల కారణాలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. కోర్టుకు తెలియజేయనుంది. న్యాయస్థానానికి అన్ని వివరాలు



తెలియజేసింది. జగన్ కు కల్పిస్తున్న భద్రత, అందుకు అయ్యే ఖర్చు వివరాలను బయటపెట్టారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు. మాజీ సీఎం జగన్ భద్రతకు ఏటా 90 కోట్లు అవసరమా అని ప్రశ్నించారు. మొత్తం 900 మంది భద్రతా సిబ్బందికి నెలకు రూ. 7.50 కోట్లు ఖర్చవుతుందని.. ఏడాదికి 90 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు చెబుతున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రాణాలకు ప్రజల వల్ల ముప్పు లేదని.. ప్రతిపక్షంలో ఉన్న ఆయన ప్రజలతో కలిసి వెళ్లాల్సిన సమయం వచ్చిందన్నారు. 900 మంది సెక్యూరిటీని పెట్టుకుంటే ఆయన ఎక్కడికి వెళ్ళగలరని?ప్రజలను ఎలా కలుస్తారని? ఆయనను ఎవరు ముట్టుకుంటారని రఘురామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు. అంతటితో ఆగని రఘురామ విదేశాల్లో ఉన్న ఆయన కుమార్తెలకు భద్రత అవసరమా అంటూ ప్రశ్నించారు. మరోవైపు ఈ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత సైతం స్పందించారు. ఓ మాజీ ముఖ్యమంత్రికి 980 మందితో భద్రత అవసరమా అని ప్రశ్నించారు. భద్రతా సిబ్బంది సంఖ్య చూస్తే ఓ చిన్న గ్రామం ఓటర్లతో సరిపోతుందని ఎద్దేవా చేశారు. సీఎం స్థాయిలో భద్రత ఎలా కల్పిస్తామని ప్రశ్నించారు. జగన్ కు కోడి కత్తి కేసు ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని నిలదీశారు. ప్రస్తుతం హోమ్ శాఖ మంత్రి అనిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. అనవసరంగా జగన్ భద్రత విషయంలో అభాసు పాలవుతున్నారు. ప్రోటోకాల్ ప్రకారం ఆయనకు భద్రత ఉంది. ఓడిపోయిన వెంటనే ఆయన ప్రైవేటు భద్రత సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నారు. తనకు ప్రభుత్వ భద్రత అవసరం లేదన్నట్టు వ్యవహరించారు. ఇప్పుడు మాత్రం సీఎం హోదాతో సమానంగా తనకు భద్రత కల్పించాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. అయితే జగన్ చేసిన నిర్వాకంతో.. ఆయన భద్రత కోసం ఏకంగా ఏడాదికి 90 కోట్లు అవుతున్న విషయం బయటకు వచ్చింది. ఇప్పుడు ఇదే హాట్ టాపిక్ గా మారింది.

# పోరాడే బలం లేదు... ధైర్యం లేదు

**లండన్, ఆగస్టు 8** 100 గ్రాముల అధిక బరువుతో ఒలింపిక్ పతకం కోల్పోయి తీవ్ర నిర్వేదంలో ఉన్న భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సంచలన ప్రకటన చేసింది. రెజ్లింగ్‌కు రిటైర్‌మెంట్ ప్రకటిస్తున్నట్లు వెల్లడించింది. రిటైర్ మెంట్ ప్రకటన చేస్తూ భావోద్వేగానికి గురైంది. ఇక పోరాడే బలం లేదంటూ రెజ్లింగ్‌కు వీడ్కోలు పలికింది. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్‌లో వినేశ్ పోస్ట్ పెట్టింది. రెజ్లింగ్ తనపై గెలిచిందని... తాను ఓడిపోయానని ఈ పోస్ట్‌లో వినేశ్ పేర్కొంది. మీ కల, తన ధైర్యం రెండు విచ్చినమైయ్యాయని... ఇక తనకు పోరాడే బలం కుడా లేదని వినేశ్ ఆ పోస్ట్‌ల పేర్కొంది. ఈ ప్రకటనతో భారత రెజ్లింగ్‌లో ఓ పోరాట యోధురాలి శకం ముగిసింది. ఒలింపిక్స్‌లో పతకం గెలిచి తన కెరీర్‌కు ఘనంగా ముగింపు పలకాలని భావించిన వినేశ్... ఇప్పుడు తీవ్ర నిర్వేదంతో ఈ అనూహ్య నిర్ణయం తీసుకోవాల్సి వచ్చింది. ఒలింపిక్స్‌లో 50 కేజీల మహిళల విభాగంలో ఫైనల్ పోరుకు ముందు 100 గ్రాముల అదనపు బరువుతో అనర్హత గురైన భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్)ను ఆశ్రయించింది. సెమీస్ గెలిచి ఫైనల్‌కు వెళ్లిన తనకు సిల్వర్ మెడల్ ఇవ్వాలని ఫిర్యాదులో కోరింది. దీనికి సంబంధించి సీఏఎస్ ఆగస్టు 8న తీర్పు ఇవ్వనుంది. సీఏఎస్ రూల్స్ వినేశ్‌కు అనుకూలంగా వస్తే భారత్‌కు మరో పతకం క్రీడల్లో వివాదాలకు సంబంధించి ఆర్బిట్రేషన్ కోర్టును 1984లో ఏర్పాటు చేశారు. తను సిల్వర్ మెడల్‌కు అర్హురాలినని ఫిర్యాదులో వినేశ్ పేర్కొందని తెలుస్తోంది. ఆర్బిట్రేషన్ తీర్పు రావాల్సి ఉండగానే వినేశ్ ఈ రిటైర్‌మెంట్ నిర్ణయం తీసుకుని అభిమానులకు వేదనను మిగిల్చింది. యునైటెడ్ ప్రపంచ రెజ్లింగ్ ఒలింపిక్స్ నిబంధనల ప్రకారం రెజ్లింగ్ మ్యాచ్ జరగనున్న రోజు ఉదయం రెజ్లర్ల బరువును కొలుస్తారు. మ్యాచ్ ఆరంభం తొలి రోజు వైద్య పరీక్షలకు, బరువును కొలుచుకునేందుకు రెజ్లర్లకు అరగంట సమయం ఇస్తారు. మంగళవారం వినేశ్ బరువు 50 కేజీల కంటే ఎక్కువ లేకపోవడంతో ఆమె రెజ్లింగ్‌లో బరిలోకి దిగి అద్భుతాలు చేసింది. అయితే బుధవారం ఉదయం వినేశ్ 100 గ్రాముల బరువు ఉండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఒలింపిక్స్, ఆసియా క్రీడలు, ప్రపంచ ఛాంపియన్‌షిప్స్, ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో ఒక్క గ్రాము అధికంగా ఉన్నా అలాంటి రెజ్లర్లు బరిలోకి దిగేందుకు అర్హత లేదు. అందుకే వినేశ్‌పై అనర్హత వేటు పడింది. కనీసం రజత పతకంతో అయినా భారత్‌కు వస్తుందనుకున్న వినేశ్.. అనర్హురాలిగా తేలి పతకానికి దూరమవడంతో భారత అభిమానులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. మ్యాచ్ రోజున ఎక్కువ బరువు ఉండే రెజ్లర్లను పోటీల నుంచి తప్పించి, చివరి స్థానం ఇస్తారు.

### చాలా భాదకరం :

భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు పడిన అంశంపై ప్యారిస్ ఒలింపిక్స్‌లో బంగారం పతకం గెలిచిన అమెరికా రెజ్లర్ సారా హిల్డర్ బ్రాంట్ స్పందించారు. బుధవారం రాత్రి జరిగిన ఫైనల్‌లో ఆమె క్యూబా రెజ్లర్ గుజ్మన్ లోపేజ్‌పై విజయం సాధించారు. లోపేజ్‌కు రజతం దక్కగా, జపాన్, చైనా రెజ్లర్లు కాంస్యాలు సాధించారు. గెలుపు అనంతరం మాట్లాడిన సారా హిల్డర్... వినేశ్ ఫొగాట్ బరువుపై స్పందించారు. వినేశ్ ఫొగాట్ బాధను తాను అర్థం చేసుకోగలనన్నారు. ఫొగాట్ గొప్ప రెజ్లర్... ఆమెపై అనర్హత వేటు పడటం బాధాకరం అన్నారు. బరువు విషయంలో తాను కూడా చాలా కష్టపడ్డానని, కాబట్టి ఆమె కష్టాన్ని తాను అర్థం చేసుకోగలనన్నారు. ఫొగాట్‌పై అనర్హత విషయం తెలిగానే ఒలింపిక్స్ విజేతను తానే అని భావించానని... కానీ గంట వ్యవధిలోనే లోపేజ్‌తో తలపడాలని తెలిసిందన్నారు. దీంతో తన ఆనందానికి బ్రేక్ పడిందన్నారు. లోపేజ్‌తో పోటీలో గెలిచి తాను పసిడిని అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. తాను కూడా బరువు తగ్గాల్సిన పరిస్థితి ఏర్పడిందని, అందుకోసం ఎంతో సాధన చేశానన్నారు. వినేశ్ విషయంలో ఇలా జరుగుతుందనుకోలేదని అన్నారు. సెమీస్‌లో ఆమె అద్భుతంగా ఆడిందని, అలాంటి రెజ్లర్‌కు ఈ ఒలింపిక్స్ ఇలా ముగుస్తుందనుకోలేదన్నారు. ఆమెకు మద్దతు తెలుపుతున్నానని... రెజ్లర్‌గానే కాకుండా వ్యక్తిగతంగానూ ఆమె మంచి మనిషి అన్నారు.

### విజేతకు ఇచ్చే సౌకర్యాలు

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్ పారిస్ ఒలింపిక్స్ మహిళల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ 50 కిలోల విభాగంలో ఫైనల్ నుంచి అధిక బరువు కారణంగా నిష్క్రమించిన విషయం తెలిసిందే. దీంతో యావత్ భారత్ షాక్‌కు గురయింది. పతకం ఖాయం అనుకున్న సమయంలో ఇలా అర్థాంతరంగా పోటీల నుంచి నిష్క్రమించడం అందరికి షాకిచ్చింది. ఈ క్రమంలో వినేశ్ స్వరాష్ట్రం హర్యానా ఆమెకు మద్ధతుగా నిలిచింది. తాజాగా అక్కడి సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. వినేశ్‌కు రజత పతక విజేతకు దక్కే అన్ని సన్మానాలు, రివార్డులు, సౌకర్యాలు అందిస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నయాబ్ సైనీ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. వినేశ్ ఛాంపియనేనని ఈ సందర్భంగా ఆమెను హర్యానా ముఖ్యమంత్రి కొనియాడారు. "అద్భుతమైన ప్రదర్శనతో ఫైనల్ వరకు వెళ్లింది. ఏ కారణంతోనైనా ఆమె ఫైనల్ ఆడకపోవచ్చు. కానీ మాకు ఆమె ఛాంపియనే. ఈ నేపథ్యంలోనే మా సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. ఒలింపిక్ మెడలిస్ట్ మాదిరిగానే ఆమెకు స్వాగతం పలకాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఒలింపిక్ రజత పతక విజేతకు దక్కే అన్ని సన్మానాలు, రివార్డులు, సౌకర్యాలను వినేశ్‌కు అందిస్తామని" అని తెలిపారు.ః

### 25 లక్షల రివార్డు

పంజాబ్‌లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ (ఎల్‌పీయూ) స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు రూ. 25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. పారిస్ ఒలింపిక్స్‌లో ఫైనల్ బౌట్‌కు ముందు ఆమెపై అనర్హత వేటు పడిన తర్వాత ఈ ప్రకటన చేసింది. ఈ సందర్భంగా యూనివర్సిటీ ఛాన్సలర్ అశోక్ కుమార్ మిట్టల్ మాట్లాడుతూ.. "మాకు వినేశ్ ఇప్పటికీ పతక విజేతే. ఆటపై ఆమె అంకితభావం, నైపుణ్యం చాలా గొప్పవి. ఈ గుర్తింపునకు ఆమె అన్ని విధాల అర్హురాలు. ఆమెకు రూ. 25 లక్షల నగదు బహుమతిని అందించడం మాకు గర్వకారణం" అని అన్నారు. కాగా, తమ విద్యార్థులు ఒలింపిక్స్‌లో స్వర్ణం గెలిస్తే రూ. 50లక్షలు, రజతం గెలిస్తే రూ. 25లక్షలు, కాంస్యం గెలిస్తే రూ. 10లక్షలు ఇస్తామని గతంలో ఎల్‌పీయూ ప్రకటించింది. అందుకే ఫైనల్ వరకు వెళ్లిన వినేశ్‌కు ఇప్పుడు రూ. 25లక్షల రివార్డు ప్రకటించింది. ఇదిలాఉంటే.. వినేశ్ ఫోగాట్‌పై పారిస్ ఒలింపిక్స్ లో ఆఖరి నిమిషంలో అనర్హత వేటు పడిన విషయం తెలిసిందే. మహిళల ఫ్రీస్టైల్ రెజ్లింగ్ 50 కిలోల విభాగంలో ఫైనల్ పోటీలకు ముందు నిర్వాహకులు ఆమె బరువు చెక్ చేశారు. ఆ సమయంలో వినేశ్ 100 గ్రాములు అదనపు బరువుతో ఉన్నట్టు గుర్తించారు. దాంతో ఆమెపై ఒలింపిక్ కమిటీ, రెజ్లింగ్ కమిటీ అనర్హత వేటు వేశాయి. దీంతో పతకం ఖాయం అనుకున్న వినేశ్ ఖాళీ చేతులతో తిరిగి రావాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే ఆమె తన కెరీర్‌కు ముగింపు పలికారు. రెజ్లింగ్‌కు గుడ్‌బై చెబుతూ వినేశ్ ఫోగాట్ కీలక నిర్ణయం తీసుకున్నారు.

## కొడాలి, వల్లభనేని... జంప్..?

- మొదటి పేజి తరువాయి

గెలిచిన కొడాలి నాని.. ఐదోసారి కి వచ్చేసరికి మాత్రం చతికిల పడ్డారు. ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. వెనిగండ్ల రాము అనే ఎన్ఆర్ఐ అభ్యర్థిని చంద్రబాబు ఓడించారు. ఈసారి ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు ఓడకపోతే తాను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ చేశారు కొడాలి నాని. అదే విషయంపై తెలుగు యువత పెద్ద పోరాటమే చేసింది. ఫలితాలు వచ్చిన తర్వాత టిడిపి యువనేతలు కొడాలి నాని ఇంటిని చుట్టుముట్టారు. ఎప్పుడు రాజకీయ సన్యాసం చేస్తావు అంటూ ప్రశ్నించారు. కొడాలి నాని స్పందించకపోయేసరికి ఆయన ఇంటిపై కోడిగుడ్లతో దాడి చేశారు. ఒకటి రెండుసార్లు తప్ప కొడాలి నాని ఇప్పుడు బయటకు రావడం లేదు. అసలు ఆయన ఏపీలో కనిపించడం లేదు. హైదరాబాదులోనే ఎక్కువగా గడుపుతున్నట్లు తెలుస్తోంది. కనీసం ఆయన ఎక్కడున్నారో అన్న ఆచూకీ ప్రధాన అనుచరులకు తప్ప.. మరి ఎవరికీ తెలియడం లేదు. దీంతో వైసీపీలోనే ఒక రకమైన గందరగోళం నడుస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కృష్ణాజిల్లాకు చెందిన వల్లభనేని వంశీ మోహన్ పై దృష్టి పెట్టింది. ఆయనపై పాత కేసులను తిరగతోడింది. అరెస్టు చేసేందుకు ప్రయత్నించింది. కానీ ఆయన విదేశాలకు పారిపోయినట్లు ప్రచారం సాగుతోంది. గన్నవరంలో టిడిపి కార్యాలయం పై దాడి కేసులు ఆయన 71 వ నిందితుడిగా ఉన్నాడు. వైసీపీ కీలక నేతలు ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. వల్లభనేని వంశీ కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్ వెళ్లాయి. కానీ ఆయన అక్కడ చిక్కలేదు. ఆయన దేశంలో ఉంటే మాత్రం తప్పకుండా అరెస్టు చేస్తారు. కనీసం లుక్ ఔట్ నోటీసులు అందుకోకుండా ఆయన విదేశాలు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు కూటమి ప్రభుత్వం దృష్టి కొడాలి నాని పై పడినట్లు సమాచారం. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన మరుక్షణం.. గుడివాడలో కొడాలి నాని అరాచకాలు ఇవి అంటూ టిడిపి శ్రేణులు ప్రచారం ప్రారంభించాయి. కొడాలి నాని అనుచరుల చేతుల్లో ఉన్న భూములను విడిపించి అసలైన యజమానులకు అందించే ప్రయత్నం చేసింది. అయితే ఈ కేసుల్లో కొడాలి నానిని అరెస్టు చేస్తారని ప్రచారం సాగింది. అందుకే ఆయన గుడివాడను విడిచి ఎక్కువగా హైదరాబాదులో ఉంటున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే ఆయన ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? అన్నది మాత్రం తెలియడం లేదు. గత ఐదు సంవత్సరాలుగా కొడాలి నాని దర్జా వెలగబెట్టారు. ముఖ్యంగా వైసీపీ నేత జగన్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో నాని ఉండేవారు. కానీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత రెండు మూడు సార్లు మాత్రమే కనిపించారు. గుడివాడలో సైతం వైసీపీ కార్యాలయానికి రావడం లేదు. ఓటమిపై సమీక్షించలేదు. ఇప్పుడు అనుచరులకు తెలియకుండా హైదరాబాదులో గడుపుతున్నట్లు తెలుస్తోంది. వల్లభనేని వంశీ ఎపిసోడ్ పక్కకు వెళ్లడంతో.. నాని పై ఫోకస్ పెట్టారని సమాచారం. మరో రెండు రోజుల్లో కీలక పరిణామాలు జరగబోతున్నాయని ప్రచారం జరుగుతోంది. అందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలి.

## ఇక కొలిక్కి రానున్న వివేకా హత్య కేసు

- మొదటి పేజి తరువాయి

హత్య కేసు ప్రస్తుతానికి ఎక్కడిదక్కడే ఉంది. సుప్రంకోర్టు గతంలో గత ఏడాది జూన్ 30 తేదీలోపు దర్యాప్తు పూర్తి చేయాలని సీబీఐని ఆదేశించింది. ఆ మేరకు సీబీఐ దర్యాప్తు పూర్తి చేసి వివరాలను సుప్రీంకోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించింది. అయితే ఇంకా దర్యాప్తు చేయాల్సి ఉందని సీబీఐ చెబుతోంది. అ అంశంపై ఇంకా సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. అదే సమయంలో వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి, గంగిరెడ్డిల బెయిల్ రద్దు చేయాలంటూ సునీత దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరగాల్సి ఉంది. ఇంకా విచారణకు రాలేదు. సీబీఐ కోర్టులో ప్రస్తుతం విచారణ జరుగుతున్నా ఇంకా పూర్తి స్థాయి ట్రయల్ ప్రారంభం కాలేదు. నిందితులకు బెయిల్ కూడా లభించడం లేదు. తాజాగా కీలక నిందితునిగా ఉన్న ఉమాశంకర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. అంతకు ముందు తనను నిందితుడు, అనుమానితుడు జాబితా నుంచి తొలగించి సాక్షుల జాబితాలో చేర్చాలని దాఖలైన పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. సీబీఐ ఇంకా దర్యాప్తు చేయాల్సి ఉన్నదని చెబుతోంది. ఇప్పటికైతే సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో అప్పటి వరకూ వివరాలు సమర్పించి సైలెంట్ గా ఉన్నారు. సుప్రీంకోర్టు నుంచి వచ్చే తదుపరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకోనున్నారు. ఈ విషయంలో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడేలా చూడాలన్న లక్ష్యంతో ఉన్న వైఎస్ సునీత సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్లతో వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సునీత.. సుప్రీంకోర్టులో సీబీఐ విచారణకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరే అవకాశాలు ఉన్నాయి. అమరావతిలో సునీత మాట్లాడినప్పుడు ఈ కేసులో ఇంకా సీబీఐ చేయాల్సింది చాలా ఉందని చెప్పారు. అంటే ఆ దిశగా ఆమె కొత్త ప్రయత్నాలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వం మారింది. అయితే విచారణ ప్రభుత్వం చేతుల్లో లేదు. కనీసం విచారణ జరిగే కోర్టులు కూడా ఏపీలో లేవు. అయితే.. హత్య జరిగింది ఏపీలో కాబట్టి.. దర్యాప్తునకు ప్రభుత్వ సహకారం పూర్తి స్థాయిలో అవసరం ఉంది. గత ప్రభుత్వం ఏ మాత్రం సహకరించలేదన్నది బహిరంగసత్యం. దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారుల మీదనే కేసులు నమోదు చేశారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ కర్నూలు పోలీసులు సహకరించకపోవడంతో అరెస్టు చేయలేకపోయారు. ప్రభుత్వంలోని పెద్దలు సీబీఐ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు. చివరికి సునీత విచారణను తెలంగాణ హైకోర్టుకు మార్చాలని సుప్రీంకోర్టుకు వెళ్లి విజయం సాధించారు. కొత్తగా దర్యాప్తు చేసే విషయంలో సీబీఐకి ఎలాంటి సహకారం కావాలన్నా పూర్తి స్థాయిలో ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. అందులో సందేహం లేదని అనుకోవచ్చు. వైఎస్ వివేకా హత్య కేసులో రాజకీయ కోణాలు ఉన్నాయని సీబీఐ చెబుతోంది. అందుకే ఈ కేసును వీలైనంత వేగంగా కొలిక్కి తీసుకు వచ్చి ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ దిశగా త్వరలో సీబీఐ మరోసారి విచారణ జరపడం.. ఈ సారి ఆటంకాలు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేసి .. నిందితుల్ని జై?కు పంపడం ఖాయమని భావిస్తున్నారు. ఈ విషయంలో వచ్చే రెండు, మూడు నెలల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటాయని అంచనా వేస్తున్నారు. వైఎస్ సునీత కూడా అదే నమ్మకంతో ఉన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ప్రయాణికులకు గాయాలు

**పెడన, పెన్ పవర్ ఆగస్టు 8:** కృత్తివెన్ను మండలం ఎండపల్లి వద్ద కారును తప్పించపోయిని దాసరి ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఆ బస్సు మొగల్తూరు నుండి హైదరాబాద్ వెళుతోంది. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం తొమ్మిది మంది ప్రయాణికులు వున్నారు. ముగ్గురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉండటంతో ఆస్పత్రికి తరలించారు.

## భార్యను కడతేర్చిన భర్త

**ఏలూరు, పెన్ పవర్ ఆగస్టు 8:** ఏలూరు జిల్లాకొయ్యలగూడెం మండలం రామానుజపురం లో భార్యను భర్తే కడతేర్చాడు. భార్య భర్తల గొడవల నేపథ్యంలో రాజనాల సూర్యచంద్రం భార్య సాయి లక్ష్మి (35)ని.. ఇంట్లో నుండి బయటకు వస్తుండగా మెడపై కత్తితో నరికి చంపాడు. పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనా స్థలంలోనే మృతురాలి మృతదేహం వుండిపోయింది. మృతురాలి బంధువులు ఘటన స్థలానికి ఆందోళన కు దిగారు

## ప్రకాశం బ్యారేజ్ వద్ద స్వల్పంగా పెరుగుతున్న కృష్ణానది వరద

**విజయవాడ, పెన్ పవర్ ఆగస్టు 8:** ప్రకాశం బ్యారేజ్ దగ్గర కృష్ణా నది వరద నీరు స్వల్పంగా పెరిగింది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 2.67 లక్షల క్యూసెక్కులు. కృష్ణానదీ పరీవాహక ప్రాంత ప్రజలు, లంకగ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. పంట్లు, నాటుపడవలతో నదిలో ప్రయాణించవద్దు. వరద నీటిలో ఈతకు వెళ్ళడం, చేపలు పట్టడం లాంటివి చేయరాదు. అత్యవసర సహాయం కోసం 1070, 112, 18004250101 టోల్ ఫ్రీ నెంబర్లకు డయల్ చేయండని అధికారులు హెచ్చరించారు

## గ్రామానికి సుస్తీ

**కాకినాడ, పెన్ పవర్ ఆగస్టు 8:** పిఠాపురం నియోజవర్గం యు కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామానికి సుస్తీ చేసింది. ప్రభుత్వ ఆసుపత్రి వెనుక కాలనీలో జ్వరాలు ప్రబలిపోయాయి. ప్రతి ఇంటిలో ఓ రోగి వున్నారు. వర్షపు నీరు, మురుగునీరు ఏకమై రోడ్డుపైనే కాలువలను తలపిస్తున్నాయి. టైఫాయిడ్, వైరల్ ఫీవర్ లు ,డెంగ్యూ వ్యాపిస్తున్నాయని స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు దృష్టి సారించి పారిశుద్ద్యంన్ని మెరుగుపరచడంతో పాటు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

### నాకు మెంటల్.. నన్ను సెలక్ట్ చేయకండి..

# క్రికెటర్ అభ్యర్థన



బంగ్లాదేశ్ పేస్ బౌలింగ్ ఆల్ రౌండర్ మహ్మద్ సైఫుద్దీన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. రెండు నెలల విరామం కావాలని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (బీసీబీ)ని అభ్యర్థించాడు. డిప్రెషన్‌తో బాధపడుతున్నందున తనని జాతీయ జట్టుకు ఎంపిక చేయొద్దని కోరాడు. క్రిక్‌బజ్ నివేదిక ప్రకారం అతను ఈ విషయాన్ని స్వయంగా బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డుకు తెలియజేసినట్లు తెలుస్తుంది. బీసీబీ కూడా అతడి నిర్ణయాన్ని గౌరవించినట్టు సమాచారం.

బంగ్లాదేశ్‌లోని రాజకీయ గందరగోళం కారణంగా అతను తన గ్లోబల్ %‌u%20 కెనడా టోర్నమెంట్ కోసం వీసా పొందలేకపోయాడు. గ్లోబల్ %u%20 తో పాటు ఇటీవలే ముగిసిన టీ20 వరల్డ్ కప్ కు ఈ ఆల్ రౌండర్ దూరమయ్యాడు. పాకిస్థాన్ తో బంగ్లాదేశ్ ఈ నెలలో టెస్ట్ సిరీస్ ఆడాల్సి ఉంది. ఆగస్టు 21 నుంచి ప్రారంభం కానున్న ఈ సిరీస్ కోసం బంగ్లాదేశ్ పాకిస్థాన్ లో పర్యటించనుంది. ఈ సిరీస్ కు ముందు పాకిస్థాన్ తో బంగ్లాదేశ్ ఏ జట్టు కొన్ని మ్యాచ్ లు ఆడనుంది. ఈ జట్టులో సైఫుద్దీన్‌కు సెలక్టర్లు చోటిచ్చారు.

ప్రాక్టీస్ మ్యాచ్ ల్లో బాగా ఆడితే ప్రధాన మ్యాచ్ లకు సెలక్ట్ చేసే ఉద్దేశ్యంలో సెలక్టర్లు ఉన్నారు. అయితే ఇంతలోనే సైఫుద్దీన్ తనని ఎంపిక చేయవద్దని షాక్ ఇచ్చాడు. బంగ్లాదేశ్ తరపున 29 వన్డే మ్యాచ్ లు.. 38 టీ20 మ్యాచ్ లు ఆడాడు. 2017 లో అంతర్జాతీయ క్రికెట్ లోకి అడుగుపెట్టిన సైఫుద్దీన్.. 2024 లో చివరిసారిగా అంతర్జాతీయ టీ20 మ్యాచ్ ఆడాడు.

# మ్యాచ్ ఫిక్సింగ్.. శ్రీలంక స్పిన్నర్‌పై ఐసీసీ విచారణ



శ్రీలంక స్పిన్నర్ ప్రవీణ్ జయవిక్రమపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అవినీతి నిరోధక కోడ్‌ను ఉల్లంఘించిందని అభియోగాలు మోపింది. 25 ఏళ్ల జయవిక్రమ మూడు వేర్వేరు కోడ్‌లను ఉల్లంఘించారని గురువారం (ఆగస్టు 8) ఐసీసీ ఆరోపించింది. అంతర్జాతీయ క్రికెట్ తో పాటు 2021 లంక ప్రీమియర్ లీగ్ సీజన్ లో అతనిపై అభియోగాలు మోపింది. జయవిక్రమ లంక ప్రీమియర్ లీగ్ లో 2021 లో జఫ్న కింగ్స్ తరపున ఆడగా.. ఆ జట్టు టైటిల్ గెలుచుకుంది. తాజాగా ముగిసిన 2024 సీజన్ లో జయ విక్రమ దంబుల్లా సిక్సర్ తరపున ఆడాడు.

తనపై వచ్చిన ఆరోపణలపై స్పందించేందుకు రెండు వారాల గడువు ఇచ్చింది. ఆగస్ట్ 6 నుంచి 20 వరకు ఈ గడువు ఉంటుంది. ఆర్టికల్ 2.4.4 మరియు ఆర్టికల్ 2.4.7 ప్రకారం %×జజ% అతనిపై నేరం మోపింది. ఆర్టికల్స్ 1.7.4.1 అదేవిధంగా 1.8.1 ప్రకారం.. అంతర్జాతీయ మ్యాచ్ ఛార్జీలతో పాటు లంక ప్రీమియర్ లీగ్ ఛార్జీకి సంబంధించి ఐసీసీ చర్యలు తీసుకోనుంది. జయవిక్రమ రెండేళ్లుగా శ్రీలంక తరపున ఆడలేదు. 2022లో ఆస్ట్రేలియాతో జరిగిన టీ20 అతనికి చివరిది.

# ఆటగాడిగానే కొనసాగుతా.. కెప్టెన్సీ అతనికే ఇవ్వండి: సూర్య కుమార్ యాదవ్



బుచ్చిబాబు ఆల్ ఇండియా ఇన్విటేషనల్ టోర్నమెంట్ ఆగస్టు 15న చెన్నైలో ప్రారంభం కానుంది. ఈ టోర్నీలో భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ముంబై తరఫున ఆడనున్నాడు. అయితే కెప్టెన్ గా ఉండడానికి మాత్రం తాను ఆసక్తి చూపించలేదట. అతడికి కెప్టెన్సీ పదవి ఇస్తానని చెప్పినా.. సూర్య మాత్రం సున్నితంగా తిరస్కరించినట్టు సమాచారం. ముంబై క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ చీఫ్ సంజయ్ పాటిల్‌కు సర్ఫరాజ్ ఖాన్ కు కెప్టెన్సీ ఇవ్వాలని సూర్య కోరాడట. ఆగస్ట్ 27 నుండి సేలం వేదికగా సూర్య.. జమ్మూ కాశ్మీర్ తో జరిగే మ్యాచ్ లో ఆడతాడని నివేదికలు చెప్పుకొస్తున్నాయి. ఈ టోర్నీ ముందు సూర్య మాటాడుతూ ఇలా అన్నాడు. "నేను బుచ్చి బాబు టోర్నమెంట్ ఆడతాను. దేశవాళీ సీజన్ ప్రారంభమయ్యే ముందు ఇది నాకు మంచి ప్రాక్టీస్ సెషన్. ఆగస్ట్ 25 తర్వాత జట్టులో చేరతాను. ఖాళీగా ఉన్నప్పుడు ముంబై, క్లబ్ జట్టు కోసం ఆడేందుకు నేను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను" అని ఈ మిస్టర్ 360 చెప్పుకొచ్చాడు. సూర్య కుమార్ ప్రస్తుతం భారత టీ20 జట్టు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నాడు. ముంబై క్రికెట్ అసోసియేషన్ ఆగస్టు 4న రంజీ ట్రోఫీకి సన్నాహకంగా ప్రారంభం కానున్న టోర్నమెంట్ కోసం ముంబై జట్టును ప్రకటించింది. ఈ ఏడాది ప్రారంభంలో ముంబైకి 42వ రంజీ ట్రోఫీ టైటిల్‌ను అందించిన కెప్టెన్ అజింక్య రహానే ఈ టోర్నీకి దూరమయ్యాడు. ఈ వెటరన్ ప్లేయర్ ప్రస్తుతం ఇంగ్లండ్ వన్డే కప్ లో లీసెస్టర్‌షైర్ తరఫున ఆడుతున్నాడు. షామ్స్ ములానీ,అంగ్క్రిష్ రఘువంశీ ఈ టోర్నీకి అందుబాటులో ఉండడం లేదు. ముంబయికి సర్ఫరాజ్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.

### ఎల్లి అవ్రామ్ యొక్క అద్భుతమైన బ్లాక్ డ్రెస్ లుక్



# అనుపమ పారితోషికం డబుల్



ఇటీవల అనుపమ పరమేశ్వరన్ గేమ్ మారిందని స్పష్టంగా అర్థమవుతోంది. ఈ క్యూట్ బ్యూటీ తన గేమ్‌లో ఉత్తమస్థానంలో ఉంది. మలయాళ చిత్రం 'ప్రేమమ్'తో తెరంగేట్రం చేసిన ఈ క్యూటీ గత 9 సంవత్సరాలుగా అన్ని సౌతిండియా చిత్రాలలో కనిపించింది. గత రెండు తెలుగు చిత్రాలైన కార్తికేయ 2 - టిల్లు స్క్వేర్ బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. అనుపమ నటించిన తమిళ చిత్రం సైరన్ కూడా విజయవంతమైంది. కార్తికేయ 2 తర్వాత అనుపమ మరోసారి నిఖిల్ సిద్ధార్థ్‌తో 18 పేజీస్ కోసం జతకట్టింది. ఇది సానుకూల సమీక్షలను అందుకుంది. ఈ విజయాలతో అనుపమ పరమేశ్వరన్ ఫేజ్ మారింది. తాజాగా టిల్లు స్క్వేర్ ఘనవిజయంతో అనుపమ స్థాయి మరింత పెరిగింది. టిల్లు గాని గాళ్ ఫ్రెండ్ పాత్రలో అనుపమ అద్భుతంగా నటించింది. మునుపటితో పోలిస్తే ఈ బ్యూటీలో గ్లామరస్ కంటెంట్ ఎలివేషన్ అదనపు హంగును జోడించింది. ఇటీవలి బాక్సాఫీస్ విజయాల దృష్ట్యా అనుపమ ఆలోచన మారిందని, నటిస్తున్న ప్రతి చిత్రానికి తన పారితోషికాన్ని రెట్టింపు చేసిందని గుసగుసలు వినిపిస్తున్నాయి. గతంలో ఒక్కో సినిమాకు లక్షల్లో అందుకునేది. ఇప్పుడు ఊహించనంత పెద్ద మొత్తం వసూలు చేస్తోందని గుసగుస వినిపిస్తోంది. అంతేకాదు.. అనుపమ కెరీర్ మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. ఇప్పటికిప్పుడు కొన్ని చెప్పుకోదగ్గ చిత్రాల్లో ఈ బ్యూటీ నటిస్తోంది. టిల్లు స్క్వేర్ తర్వాత అనుపమ సన్నివేశాన్ని తెలివిగా ఎన్ క్యాష్ చేస్తోందనేది ఇన్ సైడ్ టాక్.

ఈ బ్యూటీ హనుమాన్ దర్శకుడు ప్రశాంత్ వర్మతో తదుపరి 'ఆక్టోపస్' అనే భారీ సినిమాలో నటించనుంది. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్ట్ గురించి పెద్దగా లీకులు అందలేదు. అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో బైసన్ - లాక్‌డౌన్ అనే రెండు ప్రాజెక్టులు ఇటీవల ప్రకటించారు. మారి సెల్వరాజ్ దర్శకత్వంలో ధృవ్ విక్రమ్ సరసన తమిళ చిత్రం బైసన్ లో అనుపమ జాక్ పాట్ కొట్టింది. స్పోర్ట్స్ డ్రామా కథలో అనుపమ పాత్రకు వెయిట్ ఉందని సమాచారం. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్‌తో స్ట్రీమింగ్ హక్కుల ఒప్పందం పూర్తయిందని తెలుస్తోంది. అలాగే 'లాక్ డౌన్' చిత్రానికి ఏఆర్ జీవా దర్శకత్వం వహిస్తున్నారు.

ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న 'JSK ట్రూత్ షాల్ ఆల్వేస్ ప్రైవైల్' అనే మలయాళ చిత్రంలోను అనుపమ నటిస్తోంది. 'పెట్ డిటెక్టివ్' అనే మరో తమిళ చిత్రంలో కూడా కనిపించనుంది. ఈ సినిమాకి సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడించాల్సి ఉంది. అనుపమ తాజా చిత్రం టిల్లు స్క్వేర్ ప్రస్తుతం Netflixలో ప్రసారం అవుతోంది.

### వితిక షేరు ఫ్యాషన్ లక్ష్యాలను అధికం చేస్తోంది



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com